క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే ధనలక్ష్మి పర్యటన

కూనవరం: రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి సోమవారం మండలంలో పర్యటించనున్నట్టు అడ్డతీగల సొసైటీ అధ్యక్షులు తోట రాజేశ్వరావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఉదయం 10 గంటలకు చినార్కూరు, జగ్గవరం, కరకగూడెంలో సచివాలయ భవనాలను ప్రారంభిస్తారని, మధ్యాహ్నం 12.30 గంటలకు వెంకటాయపాలెం సచివాలయం పరిధిలో వెంకటాయపాలెం, నర్సింగపేట, దూగుట్ట గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ లు, సర్పంచ్‌లు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

సీఎం జగన్ సభకు తరలిరండి

ముంచంగిపుట్టు: విశాఖపట్నంలో ఈనెల 27న జరగనున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సభను విజయవంతం చేయాలని, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు చిన్నారావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సీఎం సభపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గం నుంచే ఎన్నికల శంఖారావం ప్రారంభమవుతుందని, 175 స్థానాల్లో గెలిపే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు వెళ్తున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసేందుకు పార్టీ శ్రేణులంతా సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చా రు. జెడ్పీ మాజీ వైస్ చైర్ పర్సన్ వెచ్చంగి పద్మ, మాజీ ఎంపీటీసీ భాస్కరరావు, నాయకులు పరశురాం, ఆనంద్, రామకృష్ణ, ప్రసాద్, ప్రకాష్ రావు, త్రినాథ్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



వాలీబాల్ కిట్లు అందజేస్తున్న మండల పార్టీ మాజీ అధ్యక్షుడు గాసి

అరకులోయ రూరల్: మండలంలో సుంకరమెట్ట పంచాయతీ బెడ్డగుడ గ్రామంలో అరకు ఎంపీ గొడ్డేటి మాధవి ఆదేశాల మేరకు ఆదివారం గ్రామ యువకులను వాలీబాల్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ మాజీ అధ్యక్షుడు గాసి మాట్లాడుతు క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాయకులు రామారావు, కుమార్, నరేష్, ప్రకాష్, గురు, శేఖర్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రాముని అక్షింతల పంపిణీ



అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు

రాజవొమ్మంగి: మండలంలోని పలు గ్రామాల్లో అయోధ్య నుంచి వచ్చిన పవిత్రమైన అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. భక్తులు బృందాలుగా ఏర్పడి వార్డుల వారీగా ఇంటింటికీ వెళ్లి అక్షింతలను అందజేశారు. అయోధ్యలో రాముని విగ్రహ ప్రతిష్ట నేపథ్యంలో ఇళ్లల్లో చేయాల్సిన పూజలు తదితర వివరాలను తెలియజేశారు.

భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన



దూసరపాములో రాముని విగ్రహంతో ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

రాజవొమ్మంగి: అయోధ్యలో సోమవారం జరగనున్న బాల రాముని విగ్రహ ప్రతిష్ట నేపథ్యంలో గ్రామాల్లో భక్తుల సందడి నెలకొంది. అయోధ్య నుంచి వచ్చిన పవిత్ర అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేశారు. విగ్రహ ప్రతిష్ట రోజున భక్తులు చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. ఏ గ్రామంలో చూసినా నగర సంకీర్తనలు, రాముని ఉత్సవ విగ్రహాలను తలపై పెట్టుకొని ఊరేగింపులు చేపడుతున్నారు. రామాలయాల్లో పూజలు, భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పలు రామాలయాల్లో సోమవారం అన్న సమారాధనకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ప్రగతి దారులు

- గ్రామల్లో జోరుగా జరుగుతున్న అభివృద్ధి పనులు
- కొండప్రాంతాలకు రోడ్డు నిర్మాణాలు
- మండలంలోని 46 గ్రామలకు రోడ్లు మంజూరు
- రూ.39.28కోట్లు మంజూరు
- మారుమూల గ్రామల్లో తీరిన రహదారి సమస్యలు





ఆమూరు గ్రామంలో గెడ్డ దాటేందుకు గిరిజనుల కష్టాలు (ఫైల్)



ఆమూరు గ్రామంలో జరుగుతున్న వంతెన నిర్మాణ పనులు



డి.చింతలవీధి నుంచి మట్టుజోరు వరకు నిర్మించిన బీటి రోడ్డు



పెద్దపెద్ద గోతులతో డి.చింతలవీధి -మట్టుజోరు రహదారి (ఫైల్)

హుకుంపేట: వర్షం కురిస్తే ఆయ గ్రామాలకు రాకపోకలకు ఇబ్బందులు పడేవారు. పూర్తిగా పాడైపోయిన రోడ్లు, వంతెనలతో నాన అవస్థలు ఎదుర్కొన్నారు. రోడ్లకు పెద్ద పెద్ద గోతులతో రహదారులు అధ్వానంగా ఉండేవి. శివారు గ్రామాలకు కనీసం రహదారి సౌకర్యం లేదు. కాలినడకనతోనే మండల కేంద్రాలకు వెళ్లేవారు... ఇవన్నీ టీడీపీ ప్రభుత్వ హయాంలో మన్యంలోని రహదారుల దుస్థితి .. రోడ్లు, వంతెనల సమస్యలు పరిష్కరించాలని టీడీపీ పాలకులకు గ్రామస్తులు పలుమార్లు వినతులు ఇచ్చినా, ధర్నాలు, ఆందోళనలు చేసినా కనీసం పట్టించుకోలేదు. దీంతో సమస్యలతో గిరిజనులు సావాసం చేశారు. కష్ట కాలంలో డోలిమోత మోస్తు ప్రాణాలు పోగొట్టుకునే వారు...అదంతా గతం..

ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో మన్యంలోని అన్ని గ్రామాలకు రోడ్లు మంజురై నిర్మాణ పనులు జరుగుతున్నాయి. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన మన్యంలోని శివారు గ్రామాలకు సైతం రోడ్లు మంజురు చేశారు. ఇప్పటికే పలు గ్రామాలకు రోడ్డు పనులు పూర్తి కాగా, కొన్ని చోట్ల నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయి. మండల కేంద్రానికి అత్యంత మారుమూల ప్రాంతం అనంతగిరి మండలనికి సరిహద్దు కొండప్రాంతం ప్రాంతం భూర్జా, మజ్జివలస గ్రామలతో పాటు చీకుమద్దుల, గన్నేరుపుట్టు పంచాయతీల్లో రోడ్డు పనులు నిర్మాణం పూర్తికాగా జర్రకొండ, గేదేలపాడు గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. తీగలవలస పంచాయతీ ఆమూరు, కొట్నాపల్లి పంచాయతీ బిసయిపుట్టు గ్రామాల్లో వంతెన నిర్మాణ పనులు పూర్తయ్యాయి. మండలంలో 33 పంచాయతీల పరిధిలో రోడ్డు సమస్యలు కలిగిన గ్రామలకు ప్రభుత్వ దృష్టి పెట్టి అభివృద్ధి పనులు చేపడుతోంది. దీంతో ఆయా గ్రామాల గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కోట్లాది రూపాయల నిధులు

మండలంలోని పీఆర్ నిధులతో 20రోడ్లు మంజురు కాగా ట్రైబల్ వెల్ఫర్ ,ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో 22 రోడ్లు మొత్తం 42 రోడ్లకు గాను వ్యయం రూ.38.53కోట్లు జగనన్న ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అంతే కాకుండా ఆమూరు వంతెనకు రూ.40లక్షలు, బిసయిపుట్టు వంతెనకు రూ.35లక్షలు మొత్తం రూ.70లక్షలతో వంతెన నిర్మాణాలు చివరి దశకు చేరుకున్నాయి. వంతెనలు రోడ్లతో కలిపి మొత్తం రూ.39.28కోట్లు ప్రభుత్వం నిధులు మంజురు చేసింది.

పీవీటీజీ గ్రామలకు రహదారులు



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మన్యంలోని కొండలపై ఉన్న మారుమూల పీవీటీజీ గ్రామాలకు కూడా రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా మండలంలోని శోభకోట పంచాయతీ ఈడలగొంది, తీగలవలస పంచాయతీ డి.గరుడాపల్లి, తడిగిరి పంచాయతీ ముల్లుమెట్ట, రాప పంచాయతీ టింఢ్‌రాయి, జర్రకొండ పంచాయతీ బురదగుమ్మి, పాతకోట పంచాయతీ ఎగరూడి గ్రామాలకు రహదారులను మంజూరు చేసింది.

– సంజీవరావు, పీఆర్ జేఈ

జగనన్నకు రుణపడి ఉంటాం



ఏళ్ల నాటి నుంచి మా గ్రామంలో వంతెన లేక ఇబ్బందులు పడ్డాం. వర్షాకాలం రాగానే రాకపోకలు నిలిచిపోయేవి. మండల కేంద్రానికి నిత్యావసర సరకుల కోసం వెళ్లేందుకు అవకాశం ఉండేది కాదు. అత్యవసర పరిస్థితుల్లో మా కష్టం ఎవరికి చెప్పుకోలేక తీవ్ర ఆవేదన చెందేవారు. ప్రభుత్వం అధికారంలో రాగానే ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, ఎంపీపీ కూడా రాజుబాబు, స్థానిక నాయకులు చొరవతీసుకుని వంతెన నిర్మాణం పూర్తి చేశారు. మా గ్రామస్తులంతా సీఎం జగనన్నకు రుణపడి ఉంటాం.

– పాంగి రవికుమార్, ఆమూరు, హుకుంపేట మండలం

ఏళ్ల నాటి కల సాకారం



మాది మారుమూల జర్రకొండ పంచాయతీ బురదగుమ్మి గ్రామం . మా ఊరు నుంచి హుకుంపేట మండల కేంద్రానికి వెళ్లేందుకు గతంలో చాలా ఇబ్బందులు పడేవారం. కాలినడక వెళ్లాల్సి వచ్చేది. శివారు గ్రామలు కావడంతో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో సమస్యను ఏ నాయకుడు పట్టించుకు లేదు. జగనన్న పాలనలో ఇటీవల మా గ్రామం వరకు రోడ్డు మంజురైంది. ఆనందంగా ఉంది. ఏళ్ల నాటి గ్రామస్తుల కల సాకారమైంది.

– సీదరి శుక్రంనాయుడు, బురదగుమ్మి , జర్రకొండ గ్రామం, హుకుంపేట మండలం

శివారు గ్రామాల్లో సైతం రోడ్లు



అరుకు నియోజకవర్గంలో రోడ్లు లేని శివారు గ్రామలకు సైతం కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేశాం. కొండ ప్రాంతల్లో కనీసం రోడ్లు లేనప్పటికీ జగనన్న ప్రభుత్వ పాలనలో రోడ్లు మంజూరు చేసి నిర్మాణాలు పూర్తి చేయించాం. మండల వ్యాప్తంగా 33పంచాయతీల పరిధిలో రోడ్డు సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి రహదారులను మంజూరు చేశాం. కొన్ని గ్రామాల్లో రోడ్లు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. పలుచోట్ల రోడ్లు కోసం ప్రతిపాదనలు పంపించాం.

– చెట్టి పాల్గుణ, అరకు ఎమ్మెల్యే

ఓటు హక్కుపై అవగాహన



సుంకరమెట్ట వారపు సంతలో అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ వేణుగోపాల్

అరకులోయ రూరల్: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వేణుగోపాల్ కోరారు. సుంకరమెట్ట వారపు సంతలో నేచర్ సంస్థ ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై కళాజాత ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు వారపు సంతలు, గ్రామల్లో కళాజాత ప్రదర్శనల ద్వారా విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరారు. నేచర్ సంస్థ కో-ఆర్డినేటర్లు గౌరీశంకర్ పట్నాయక్, ప్రసాద్, కళా బృందం సభ్యులు సంతోష్‌కుమార్, వరహాలక్ష్మి, సుమిత్ర, పద్మ, శాంతి, మొత్తి, కొండప్ప, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ చిరంజీవి పడాల్

పెదబయలు: మండలంలో 23 గ్రామ పంచాయతీల పరిధిలో 49 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు 4123 మంది కొత్త ఓటర్లను నమోదు చేసినట్టు తహసీల్దార్ టి.చిరంజీవి పడాల్ తెలిపారు. ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 5,363 మంది ఓటర్ల పేరు, ఇంటి పేరు, ఒక బూత్ నుంచి మరో బూత్‌కు మార్పులు చేయడం జరిగిందని, అలాగే 2,274 మంది ఓటర్లు వారి కుటుంబ సభ్యుల, మరణ ధ్రువపత్రాలు సమర్పించిన తరువాత మృతి చెందిన ఓటర్లను తొలగించినట్టు తెలిపారు.రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమవారం సమావేశం నిర్వహించనున్నట్టు చెప్పారు. ఆర్ఐ సింహాచలం, బూత్ స్థాయి అధికారులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు

ఎటపాక: అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలంలో పెట్రోల్ బంకు నిర్మాణంపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకున్నారు. తెలంగాణ, ఆంధ్రా సరిహద్దు ప్రాంతంలోని ఎటపాక మండలం మేడువాయి వద్ద పెట్రోల్ బంకు నిర్మాణ పనులు చేస్తున్నారు. ఈ స్థలం ప్రభుత్వానికి చెందినట్టుగా అధికారులు చెబుతున్నారు. పనులు నిలిపివేయాలని పలుమార్లు నోటీసులు ఇచ్చినా నిలుపుదల చేయకపోవడంతో ఉన్నతాధికారుల సూచనల మేరకు కూల్చివేశామని తహసీల్దార్ పృధ్వీ చెప్పారు. బంకు నిర్వాహకులు రహదారిపై బైఠాయించి ఆందోళన చేశారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు. అయితే నిరసన చేపట్టిన బంక్ నిర్మాణదారులు కొండిశెట్టి నాగేశ్వరరావు, వెంకట్‌లను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషనుకు తరలించారు.



అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన దృశ్యం

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి చేయూత

చింతూరు: మండలంలోని పేగలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి జమాల్‌ఖాన్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం వితరణ అందచేశారు. గ్రామానికి చెందిన మడకం సీతయ్య అనే గిరిజనుడి ఇల్లు అగ్ని ప్రమాదంలో దగ్ధమైనట్టు తెలుసుకున్న ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు జమాల్‌ఖాన్ తన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంటి సామగ్రిని ఇచ్చారు. రూ.32 వేల విలువైన సిమెంటు రేకులు, ఐరన్ పైపులను బాధితుడికి అందజేశారు. ట్రస్టు నిర్వాహకులు ఇమ్రాన్, సుభానీ తదితరులు పాల్గొన్నారు.



దగ్ధమైన ఇంటిని పరిశీలిస్తున్న ఆయుర్వేద వైద్యుడు జమాల్‌ఖాన్

ఆకట్టుకున్న ఎడ్ల పరుగు పందెం

దేవరాపల్లి: బోయిలకింతాడలో మరిడిమాంబ తీర్థం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా ఎడ్ల బళ్ల పరుగు పోటీలు హోరాహోరీగా సాగాయి. వీటిని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు, సర్పంచ్ బూరె బాబూరావు, గ్రామపెద్దలతో కలిసి ప్రారంభించారు. పోటీల్లో జిల్లా వ్యాప్తంగా పది ఎడ్ల బళ్లు పాల్గొన్నాయి. చోడవరం మండలం సింహాద్రిపురానికి చెందిన అభయాంజనేయ స్వామి ఎడ్లు విజేతగా నిలిచాయి. హర్షవర్ధన్‌నాయుడు(దండిసురవరం) ద్వితీయ, సంపత్‌వినాయక(సర్వాపురం) తృతీయ, నాల్గు, ఐదు, ఆరో స్థానాల్లో మజ్జి రాజేష్, అద్దేపల్లి అనిల్‌కుమార్, శ్రీకృష్ణ పరమాత్మ(చుక్కపల్లి) ఎడ్లు నిలిచాయి. ఏడో స్థానంలో అద్దెపల్లి పాలవెల్లి(చుక్కపల్లి), 8వ స్థానంలో సిద్ది వినాయక(లక్కవరం), 9వ స్థానంలో శ్యామ్‌కుమార్(లక్ష్మీపురం) ఎడ్లు నిలిచాయి. విజేతలకు రూ.15 వేలు, రూ.12 వేలు, రూ.9 వేలు, రూ.6 వేలు, రూ.4 వేలు, రూ.3 వేలు, రూ.2 వేలు, రూ.1,500, రూ.వెయ్యి చొప్పున బహుమతులను సర్పంచ్ బాబురావు తదితరులు అందజేశారు. కార్యక్రమానికి స్థానికులతో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చారు.



ఉరకలేస్తున్న ఎడ్లు

జగనన్నతోనే ప్రజా సంక్షేమం సాధ్యం

రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

చింతూరు: కులాలు, మతాలకు అతీతంగా ప్రతీ గడపకు నేరుగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని, సంక్షేమ పథకాల అమలు కేవలం వైఎస్సార్ సీపీతోనే సాధ్యమని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మండలంలోని ఎ.జి.కొడేరు సచివాలయ పరిధిలోని మల్లెతోట, ఎ.జి.కొడేరు, చట్టి సచివాలయ పరిధిలోని వీరాపురం, చట్టిలో ఆదివారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి గడిచిన నాలుగున్నరేళ్లుగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించి, ఆయా పథకాల ద్వారా లబ్ధిదారులకు ఎంత నగదు వచ్చిందో ఆమె తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వ పాలనలో ఏజెన్సీలో ఎంతో మంది గిరిజనులకు పోడు భూములకు పట్టాలు మంజూరైనట్టు చెప్పారు. గ్రామ సచివాలయం, వార్డు వలంటీరు వ్యవస్థ ద్వారా నేరుగా పేదల ఇంటికే సంక్షేమ పథకాలు అందుతున్నాయని, గత ప్రభుత్వాలకు భిన్నంగా వైఎస్సార్‌సీపీ హయాంలో గ్రామాల్లో పరిపాలన కొనసాగుతుందన్నారు. పింఛన్ సొమ్మును మూడు వేలకు పెంచడం చరిత్రాత్మకమన్నారు. ఇచ్చిన హామీలన్నింటిని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేశారన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపడుతున్నామని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని ఎమ్మెల్యే ధనలక్ష్మి స్పష్టం చేశారు. గ్రామాల్లో తాగునీటి సమస్యపై కలెక్టర్‌తో మాట్లాడి సత్వరమే పరిష్కారమయ్యేలా చర్యలు చేపడతామని, ఎ.జి.కొడేరులో కొత్తగా బోరు వేయిస్తామన్నారు. పోలవరం ముంపు ప్రాంతాలను యూనిట్ తీసుకుని ఆయా గ్రామాలను ముంపులో చేర్చేందుకు కృషి చేస్తానని హామీనిచ్చారు. గడప గడపకు ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఏజీకొడేరు సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాలకు సంబంధించి 1,400 మంది లబ్ధిదారులకు రూ.10 కోట్లు అందించడం జరిగిందని, గడచిన నాలుగేళ్లలో రూ 1.35 కోట్ల మేర అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆమె తెలిపారు. చట్టి సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాలకు సంబంధించి 1,190 మంది లబ్ధిదారులకు రూ 6.50 కోట్లు అందించామని, గడచిన నాలుగేళ్లలో అభివృద్ధి పనుల నిమిత్తం రూ 1.50 కోట్లు ఖర్చు చేసినట్టు ఎమ్మెల్యే ధనలక్ష్మి స్పష్టం చేశారు. ఎస్టీ కమీషన్ సభ్యుడు చిచ్చడి మురళి, ఎంపీపీ సవలం అమల, వైస్ ఎంపీపీలు మేడేపల్లి సుధాకర్, యడమ అర్జున్, నాయకులు కోట్ల కృష్ణ, రాంప్రసాద్, సాయి, మురళి, రాజు, జక్రియా, ఖాదర్‌షరీఫ్, రాంబాబు, వీరయ్య, జిలానీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీడీవో రవిబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



చింతూరు మండలం మల్లెతోటలో గ్రామస్తులకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

నేడు రామాలయాల్లో ప్రత్యేక పూజలు



రాజేంద్రపాలెంలో రామాలయాన్ని శుభ్రం చేస్తున్న భక్తులు

కొయ్యూరు: అయోధ్యలో సోమవారం బాలరాముని విగ్రహ ప్రతిష్ట నేపథ్యంలో గ్రామాల్లోని రామాలయాల్లో పరిశుద్ధ జలాలతో శుభ్రం చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే అయోధ్య రామతీర్థ ట్రస్ట్ నుంచి తీసుకువచ్చిన పవిత్ర అక్షింతలను గ్రామాల్లో ఇంటింటా పంపిణీ చేశారు. అయోధ్యలో పూజలు పూర్తయిన అనంతరం ఆయా అక్షింతలను తలపై వేసుకోవాలని, సాయంత్రం ఇళ్లల్లో దీపారాధన నిర్వహించాలని అర్చకులు చెబుతున్నారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన ఏర్పాటు చేస్తున్నట్టు స్థానిక రామాలయ కమిటీ పేర్కొంది.

నేడు శోభాయాత్ర

అడ్డతీగల: అయోధ్య రామ మందిరంలో బాలరాముని విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకుని సోమవారం సాయంత్రం 4.30 గంటలకు జై శ్రీరామ్ శోభాయాత్ర (బైక్ ర్యాలీ) నిర్వహించనున్నట్టు ఆర్ఎస్ఎస్ ఖండవాహ సభ్యుడు అనంతపల్లి వీర్రాజు తెలిపారు. స్థానిక మార్కెట్ రోడ్డులోని కోదండ రామాలయం నుంచి శోభాయాత్ర నిర్వహిస్తామన్నారు. అడ్డతీగల నుంచి డొక్కపాలెం, ఎల్లవరం, వేటమామిడి రేణుకా ఎల్లమ్మ గుడి వరకూ యాత్ర సాగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

బాధితులకు అండగా ప్రభుత్వం

చింతూరు: అనారోగ్యం బారిన పడి వైద్యం చేయించుకున్న వ్యక్తికి ప్రభుత్వం ద్వారా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆదివారం అందజేశారు. ఉలుమూరుకు చెందిన పూనెం నాగేశ్వరరావు అనారోగ్యం బారినపడి వైద్యం చేయించుకోగా అతనికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.55వేల చెక్కు మంజూరైంది. ఆయా చెక్కును, అలాగే వీరాపురానికి చెందిన పీసం రాఘవయ్య ఇటీవల మృతి చెందగా అతని కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా పథకంలో భాగంగా తక్షణ సాయం కింద మంజూరైన రూ.10 వేల నగదును కూడా ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం బాధితులకు అండగా నిలుస్తోందన్నారు. ఎస్టీ కమీషన్ సభ్యుడు చిచ్చడి మురళి, ఎంపీపీ సవలం అమల, వైస్ ఎంపీపీ మేడేపల్లి సుధాకర్, సర్పంచ్‌లు అగరం సుబ్బలక్ష్మి, బీరబోయిన రత్నకుమారి, నాయకులు జక్రియా, రాంప్రసాద్, మురళి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందచేస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

రేలపండగ నిర్వహణ కమిటీ ఏర్పాటు

చింతూరు: మండల కేంద్రంలో వచ్చే నెల 9 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయస్థాయి రేలపండగ నిర్వహణ కమిటీని ఏర్పాటు చేసినట్టు ఆదివాసీ సంక్షేమ పరిషత్ జాతీయ ప్రధాన కార్యదర్శి సున్నం వెంకటరమణ తెలిపారు. ఆదివారం చింతూరులో జరిగి న సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా నిర్వహిస్తున్న ఈ పండుగను అందరూ విజయవంతం చేయాలని ఆయన కోరారు. సున్నం వెంకటేశ్వర్లు, పూనెం బాబూరావు, పూసం శ్రీను, సోడె మురళి, నాగేశ్వరరావు, రమణ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.